భక్తి యోగం

# దత్తాత్రేయ పవిత్ర క్షేత్రములు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

“ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్” ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని ఇంటర్నెట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. సేకరణ కర్త పేరు మాకు తెలియరాలేదు, అయినా వారు మంచి సేవ చేసారు కావున ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. దీనిద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
2) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
3) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో ఇంటర్నెట్ నుంచి సేకరించి ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org   Mobile App: Free Gurukul   email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul   Helpline/WhatsApp: 9042020123

“ మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి “

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014



# శ్రీ దత్తాత్రేయ పవిత్ర క్షేత్రములు

**1. మాహూరము :**

ఇది మరాట్వాడా, నాందేడ్ జిల్లా, కినావట్ తాలూకాలో వున్నది. "చాంగ్‌దేవ్", రావుల్" మొదలగు దత్తభక్తులు దత్తసాక్షాత్కారము పొందిన స్థలము. ఇక్కడ ఒక శక్తి పీటమున్నది. పరశురాముని తల్లి రేణుక భర్త జమదగ్నితో కలిసి ఇచ్చటనే సహగమనము చేసినది. ఇచ్చటనే ఒక పతివ్రత మరణించిన భర్తను దత్త అనుగ్రహము వల్ల సజీవునిగా చేసుకొన్నది. మహానుభావసాంప్రదాయమున ఈ ప్రదేశము గొప్ప మహిమ గల పుణ్యక్షేత్రము. విష్ణుదాసు ఇచ్చటనే నివాసమేర్పరుచుకొనెను. దాసోపంతు ఇచ్చటనే 12 సంవత్సరాలు తపస్సు చేసి దత్తసాక్షాత్కారమును పొందెను.

ఈ మాహూరి తీర్థములో రేణుకాదేవి, అనసూయ, దత్తాత్రేయ మందిరములు, అమృతకుండము, సర్వతీర్థము, కమల తీర్థము కలవు. ఇచ్చుట పురాతన దత్త మందిరమొకటి మాహూరికి 10 కిమీ దూరములో వున్నది. ఇది ఒక గుట్టపై వున్నది. ఈ మందిరము 1297 సంవత్సరములో నిర్మింపబడినది.

మూల మందిరము కొలతలు 10 అడుగులు 12 అడుగులు ఇచ్చట గొప్ప గొప్ప దత్త ఉత్సవములు జరుపుచుందురు.

**2. గిరినార్ :**

గుజరాత్ రాష్ట్రంలో జునాఘడ్‌కు దగ్గరలో నున్న గిర్‌నార్ అను పేర పర్వత శిఖరముపై దత్తమందిరము వున్నది. ఇది హిందూ, ముస్లిం,

జైన, బౌద్ధ సాంప్రదాయములకు కూడలి. ఈ గిరినార్ పర్వత శిఖరముపై ఒక జైన్ మందిరము ఒక ముస్లిముల దర్గా, గోరక్‌నాథ్ మందిరము, శివమందిరము, దేవీమందిరము వున్నవి. దత్తాత్రేయ పాదుకలున్న మందిరము చేరుటకు సుమారు (10,000) పదివేల మెట్లు ఎక్కుటగాని, దిగుటగాని చేయవలసి యుండును. రఘునాథ్, కినారామ్, అఘోరీ, నారాయణ మహారాజ్ మొదలగు భక్తులు ఇచ్చట దత్త సాక్షాత్కారము పొందిరి.

**3. కరెంజ :**

ఇది శ్రీ నృసింహ సరస్వతీస్వామి వారి జన్మస్థలము. ఇది మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో వున్నది. బుషావల్, నాగపూర్ రైల్వే మార్గంలో మూర్తిజాపూర్ జంక్షన్ వస్తుంది. ఆ స్టేషన్‌లో దిగి 20 మైళ్ళు దూరంలో ఉన్న కరంజ స్టేషన్‌కు చేరవలెను. కరంజ స్టేషన్ నుండి కరంజకు వెళ్ళవలెను. అక్కడ గురు మందిరమున్నది.

**4. ఔదుంబర్ :**

పూనా-మిరాజ్ రైలుమార్గంలో పూనాకు 144 మైళ్ళదూరంలో భిల్లవాటి స్టేషన్ వస్తుంది. భిల్లవాటి స్టేషన్‌లో దిగి నాలుగుమైళ్ళు దూరంలో వున్న కృష్ణానది ఒడ్డుకు చేరవచ్చును. టాంగాలు, మోటారులు దొరుకును. అవతలి ఒడ్డున ఔదుంబర వృక్షమున్నది. ఇది ప్రాచీనమైనది.

ఈ ఔదంబర మూలములో శ్రీ నృసింహసరస్వతి స్వామివారు నివసించిరి. అందుకు ఇది గొప్ప పుణ్యక్షేత్రమయ్యెను. ఇచ్చట దత్త పాదుకలున్న మందిరము ఉన్నది. బ్రహ్మానందస్వామివారి శిష్యుడు సహజానందస్వామి ఈ మందిరమును నిర్మించెను. భిల్లవటి నుండి కృష్ణ అవతలి ఒడ్డున ఉన్న ఔదుంబరమును చేరుటకు కష్టము లేకుండా 1926 సంవత్సరంలో బ్రిడ్జి కట్టినారు. దత్త మందిరము ప్రక్కనే ఔదంబర వృక్షమున్నది. ఇక్కడే బ్రహ్మానందసరస్వతులు మఠమున్నది. ఈ మహాపరుషుడు 1926 సంవత్సరంలో గిరనార్ నుండి ఔదుంబరము వద్దకు వచ్చి తపస్సు చేసుకొని సిద్ధి పొందారు. కొల్హాపురము నుండి వచ్చిన మంద బుద్ధి కల బాలునికి శ్రీ నృసింహ సరస్వతీ స్వాములు వారు ఇక్కడనే జ్ఞానమును ప్రసాదించెను.

**5. నరసోబావాడి :**

మిరాజ్ నుండి కొల్హాపురమునకు వెళ్ళు రైలు మార్గంలో మిరాజ్‌స్టేషన్‌కు 8 మైళ్ళ దూరంలో జయసింగ్‌పూర్ స్టేషన్ వస్తుంది. అక్కడ నుండి మోటారు వాహనముల మీద కృష్ణా పంచగంగానదీ సంగమ స్థానమునకు వెళ్ళవచ్చును. ఇక్కడ “నరసోబా” మందిరమున్నది. ఇక్కడ శ్రీనృసింహసరస్వతీ స్వామి 12 సంవత్సరాలు నివసించిరి. ఇక్కడ దత్తమనోహర పాదుకలు కూడా వున్నవి. కల్పవృక్షమనదగు ఔదుంబర వృక్షమున్నది. మనోహర పాదుకలకు ఇచ్చట ప్రతినిత్యము పంచామృత స్నానాదులు కన్నులు పండుగగా చేతురు. ఇచ్చట శ్రీవాసుదేవానంద సరస్వతీ స్వాములు వారి చిహ్నముగా స్మృతి మందిరమున్నది.

శ్రీ నారాయణస్వామి, శ్రీ కాశీకర్ స్వామి, గోపాలస్వామి, మౌనస్వామి మొదలగు తపోధనుల సమాధులు కూడా ఉన్నవి. వీరు శ్రీదత్త భగవానుని సంపూర్ణ అనుగ్రహమును పొందినవారు.

**గాణగాపురం :**

పూనా నుండి రాయచూర్ వెళ్ళు రైలు మార్గంలో గాణగాపూర్ స్టేషన్ వున్నది. ఇక్కడ దిగి 14 మైళ్ళు దూరంలో వున్న భీమా, అమరజానదుల సంగమము దగ్గరగా వున్న గాణగాపురంనకు బస్సుపై వెళ్ళవచ్చును. ఇక్కడ శ్రీనృసింహసరస్వతీ స్వామివారు సుమారు 24 సంవత్సరములు వుండిరి. భక్తులను అనుగ్రహించెను. దత్తక్షేత్రము లన్నిటిలోను ప్రశస్థమైనది ఈ గాణుగాపురము. మొదట శ్రీనృసింహ సరస్వతీ స్వామి ఈ సంగమ స్థానమునందే యుండెను. భక్తుల కోరికపై గాణగాపుర మఠమునకు వచ్చెను.

ఇచ్చుట శ్రీదత్త ప్రభు అవతారమైన శ్రీశ్రీశ్రీనృసింహ సరస్వతీ స్వాముల వారి నిర్గుణపాదుకలు వున్నవి. ఇచ్చటి పాదుకలకు జలాభిషేకము లేదు. కేవలము అష్టగంధలేపనము, కేసరిలేపము మాత్రమే చేయుదురు. శివపార్వతులు, నాగనాథ ఆంజనేయ విగ్రహములు, పరిసర ప్రాంతము లలో వున్నవి. భీమా అమరజానదుల సంగమస్థానము మఠమునకు 5 కిమీ దూరంలో నున్నది. పరిసరములలో అష్టతీర్థములున్నవి.

1. షట్కాలతీర్థము
2. నరసింహతీర్థము
3. భాగీరథీతీర్థము
4. పాపవినాశతీర్థము
5. కోటితీర్థము
6. రుద్రపాదతీర్థము
7. చక్రతీర్థము
8. మన్మథతీర్థము

దత్త జయంతి ఉత్సవములు అతి వైభవముగా జరుపబడును. దత్తోపాసకులగు భక్తులు ఈ క్షేత్రములో నెలలు, సంవత్సరములు, దత్త అనుగ్రహమును పొందుటకు తపస్సు, పూజలు గురుచరిత్ర పారాయణ ములు చేయుచుందురు. నేటికి ఈ నిర్గుణ పాదుకల రూపంలో శ్రీనృసింహ సరస్వతీ స్వామి వున్నారు.

**కొల్హాపూర్ :**

ఇది శ్రీ దత్త భగవానుని భిక్షాటనస్థలము. ఇచ్చట సుందరమైన దత్త మందిరమున్నది. మందిరములో నాలుగు వేళలా హారతులను ఇచ్చెదరు. ఆ సమయమున భూత, పిశాచ, బాధలు బాపుకొనుటకు రోగపీడితులు ఇక్కడకు చేరెదరు.

**నాశిక్ :**

ఇచ్చుట ఏకముఖీ శ్రీదత్తాత్రేయ మందిరమున్నది. ఈ మూర్తికి ఆరుచేతులున్నవి. శంఖము, చక్రము, గదా, పద్మము, త్రిశూలము రుద్రాక్షమాల హస్తములందువున్నవి. మరియు పవిత్ర గోదావరి తీరమున వున్నది. ఇది కూడా పవిత్ర దత్తపుణ్యక్షేత్రము.

**కురుగడ్డ :**

హైదరాబాదు నుండి రాయచూర్ బస్సు మార్గములో మక్తాల్ (మహబూబ్‌నగర్ జిల్లా) లో దిగి అక్కడి నుండి పంచదేవపాడు చేరి అక్కడ నది దాటి కురువపురం లేదా కురుగడ్డ చేరవచ్చు. రాయచూర్‌కి 14 కి.మీ. దూరంలో యాపలదిన్నె అనే చిన్న గ్రామము కలదు. అక్కడ బస్సు దిగి 4 మైళ్ళు వెళ్ళినచో ఆత్కూరు అను చిన్న పల్లెవచ్చును. ఇది కృష్ణానది ఒడ్డున వున్నది. ఈ నదికి మధ్యలో కురుగడ్డ వున్నది. రాయచూర్ నుండి ఆత్కూరు వరకు బస్సులు కూడా కలవు. కురగడ్డ ఊరుచుట్టూ

కృష్ణానది రెండు పాయలుగా చీలి దానిని చుట్టి ప్రవహించుచున్నది. కురుగడ్డలో శ్రీవాసుదేవానంద సరస్వతీస్వామీ (టెంబే స్వామి) తపస్సు చేసుకున్న గుహనేటికీ వున్నది. శ్రీపాదవల్లభ స్వామి వారి పాదుకల మందిరము కలదు. ప్రతినిత్యము పాదుకలకు అభిషేకము, పూజలు, జరుపుచుందురు. గురుచరిత్రలో కురువపురములో (కురుగడ్డ) శ్రీపాదవల్లభులు భక్తులను అనుగ్రహించిన కధలు విపులముగా వర్ణించబడినవి.

**పాంచాలేశ్వరము :**

మన్మాడ్ హైదరాబాదు రైలు మార్గములో ఔరంగాబాద్ స్టేషన్‌లో దిగవలెను. మోటారులో శహగడ్ అను ఊరు వరకు వెళ్ళవలెను. ఇక్కడకు 4 మైళ్ళ దూరంలో రాక్షసభువన్ అనే ఊరు వరకు చేరవలెను. ఇక్కడనే శనేశ్వరుని దేవాలయం కలదు. ఇక్కడి నుండి మైలు దూరంలో పాంచాలేశ్వరమున్నది. గోదావరినది ఒడ్డున ప్రాంతము. ఇది అతి రమణీయమగు దత్తాత్రేయ స్థానము.

**నారేశ్వర్ :**

ఇది గుజరాత్ రాష్ట్రంలో నర్మదానది ఒడ్డున కలదు. ఇచ్చట శ్రీవాసు దేవానంద స్వామి వారి శిష్యుడు రంగావధూత సమాధి, శ్రీ దత్తాత్రేయుని మందిరము వున్నది. బరోడా నుండి బస్సు సర్వీసు కూడా కలదు. ఇచ్చట ధర్మశాలలు చక్కగా నివాసయోగ్యముగా నుండును.

**గరుడేశ్వర్ :**

ఇది నర్మదా నది ఉత్తర ఒడ్డుపై వున్నది. గజాసురుడు శంకరుని ఆజ్ఞతో కరోటీశ్వర్ అను శివలింగమును స్థాపించెను. ఇచ్చట నారదేశ్వరుని మందిరము కూడా కలదు. ఇచ్చట శ్రీవాసుదేవానంద సరస్వతీస్వామి దత్త మందిరమును స్థాపించెను. బరోడా నుండి గరుడేశ్వరుకు దూరము 6 మైళ్ళు.

**భట్‌గాంవ్ (నేపాల్) :**

ఇది దత్తాత్రేయుని జన్మస్థానము గిర్‌నార్ వలె ఈ క్షేత్రము కూడా పవిత్రమైనది. ఇచ్చట అనుసూయా పర్వతమున్నది. ఒక్కడ ఒక ముఖము రెండు చేతులున్న దత్త విగ్రహమున్నది. ఇది ప్రభుని తొలిరూపమని అందరూ భావింతురు.

**పిఠాపురము :**

విజయవాడ – వాల్తేరు మార్గములో పిఠాపురము కాకినాడకి దగ్గరగా నున్నది. ఇది శ్రీపాదవల్లభుని జన్మస్థలము. శ్రీదత్త మందిరము కుక్కుటేశ్వర ఆలయమునకు ఒక ప్రక్కగా వున్నది. ఆ మందిరము ప్రక్కనే ఒక ఔదంబర వృక్షమున్నది. అది ఎంతో పవిత్రమైనది. అక్కడకు దగ్గరలోనే శ్రీ వేణుగోపాల స్వామి గుడికి దగ్గరగా శ్రీ పాదవల్లభ మహాసంస్థానం సద్గురు శ్రీ శ్రీధరస్వామి శిష్యులైన శ్రీ రామస్వామిగారి ద్వారా నిర్మించబడినది. అది శ్రీపాదుల జన్మస్థలమని ప్రతీతి.

మహారాష్ట్రము నుండి అనేక మంది భక్తులు ఇక్కడకు వచ్చి దత్త ప్రభువుని అర్చింతురు ఇది చాలా పవిత్ర పుణ్యక్షేత్రము.

**మాణిక్యనగర్ :**

హైదరాబాదు నుండి గుల్బర్గా వెళ్ళే బస్సులో హుమ్నాబాద్ చేరాలి.

అక్కడికి నాలుగు ఫర్లాంగుల దూరంలో మాణిక్యనగర్ యున్నది. పూనా నుండి రాయచూర్ వెళ్ళు రైలు మార్గంలో గుల్బర్గాస్టేషన్ వచ్చును. బస్సులో 40 మైళ్ళు దూరంలో వున్న హుమ్నాబాద్ చేరవలెను. అక్కడ నుండి ఒక మైలు దూరంలోనే మాణిక్యనగర్ వున్నది. కలియుగమునందు దత్త ప్రభువు అవతరించిన అవతారములలో మూడవవారు ఈ మాణిక్య ప్రభు మహారాజ్.

ఇక్కడ దత్తావతారమైన మాణిక్య ప్రభు మహారాజ్ వారి సుందర మందిరమున్నది. మార్గశిరమాసము శుద్ధ ఏకాదశి నుండి పూర్ణిమ వరకు ఉత్సవములు అతి వైభోగముగా చేసెదరు.

**అక్కల్‌కోట :**

షోలాపూర్, గాణుగాపురం నుండి బస్సులు కలవు. పూనా నుండి రాయచూర్ వెళ్ళు రైలు మార్గంలో అక్కల్ కోట రోడ్ స్టేషన్ వస్తుంది. అక్కడ దిగి 7 మైళ్ళు బస్సులో అక్కల్‌కోటకు వెళ్ళవచ్చును. ఇక్కడ అక్కల్‌కోట స్వామి సమాధివున్నది అక్కల్‌కోట మహారాజ్‌వారు దత్త అంశలలో 4వ అవతారముగా చెప్పబడినారు. అక్కల్ కోట స్వామివారు ఈ క్షేత్ర పరిసర ప్రాంతములలో ఎన్నో గొప్ప గొప్ప లీలలను చేసి "స్వామి సమర్థ" గా కీర్తించబడినారు. పాదుకల మఠము, సమాధి మందిరము, ఇంకా ఎన్నో ఇక్కడ వున్నవి. ఇది చాలా పవిత్రక్షేత్రము.

**షిరిడి :**

ఈ రోజులలో షిరిడి సాయిబాబా గురించి తెలియనివారు వుండరు. ఇది ఔరంగాబాదు జిల్లాలో వున్నది. శ్రీ షిరిడి సాయిబాబా దత్త ప్రభుని అవతారములలో అత్యంత ప్రసిద్ధుడు. పరిపూర్ణ దత్తావతారము, శ్రీ బాబావారు.

**ఖేడగాం :**

ఇక్కడ శ్రీ నారాయణ మహారాజ్ వారు నిర్మించిన దత్తమందిరమున్నది. ఇది పూనా నుండి డోండ్ వెళ్ళు రైలు మార్గంలో ఖేడగాం స్టేషన్ వచ్చును. ఇక్కడ దిగి బస్సులో అక్కడకు వెళ్ళవచ్చును.

Please Visit :
http://www.sripadavallabha.com/